# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
• జిల్లా బ్యూరో చీఫ్‌లు
• జిల్లా స్టాఫ్ రిపోర్టలు
• నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
• మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 301 బుధవారం 19 జూన్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri






# ఫీజుల మోత!

- ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్న ప్రతి ఒక్కరు
- ఎన్ని కష్టాలు భరించైనా సరే యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులను చెల్లిస్తున్న వైనం
- ప్రతి ఏడాది రకరకాల కారణాలు చెబుతూ ఫీజుల పెంపు
- విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు
- 90 శాతంపై ఇలాగే ఉన్న స్కూళ్ల పరిస్థితి

## భరించేది ఎలా?




హైదరాబాద్

ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. ఖర్చు ఎంతైనా పర్లేదు? తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆరాటపడుతున్నారు. ఎన్ని కష్టాలు భరించైనా సరే?. యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులను చెల్లిస్తున్నారు.ఇక ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంగతి చూస్తే?.నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు. తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రతి ఏడాది కూడా ఫీజులు పెంచుతూ రకరకాల కారణాలు చెబుతున్నారు. ఫీజులు మాత్రమే కాకుండా పుస్తకాలతో పాటు స్టేషనరీ అంటూ మరో రూపంలో కూడా దండుకునే పనిలో ఉంటున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు, నిబంధనలు తీసుకొచ్చినప్పటికీ. వీరి దూకుడుకు కళ్లెం వేయలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల - మిగతా3లో

# మేం పాలకులం కాదు... సేవకులం



- ఐటీసీలుగా ఐటీఐలు
- మేం పాలకులు, మీరు బానిసలు అనే ఆలోచన లేదు. మేం సేవకులం
- ఐటీఐల్లో విద్యార్థులకు నేర్పించే నైపుణ్యాలు ఉపయోగం లేకుండా పోయాయి
- 50 ఏళ్ల నాటి నైపుణ్యాలను ఐటీఐల్లో నేర్పిస్తున్నారు
- అప్ గ్రేడ్ కావాల్సిన అవసరం ఉంది
- ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నాం
- సర్టిఫికెట్ ఉంటే సరిపోదు సాంకేతిక నైపుణ్యం ఉండాలి
- మల్లేపల్లిలో ఐటీఐ స్కిల్ డెవలప్‌మెంట్ అప్‌గ్రేడేషన్ ప్రాజెక్టుకు సీఎం రేవంత్ భూమి పూజ

హైదరాబాద్

ప్రస్తుతం ఐటీఐల్లో విద్యార్థులకు నేర్పించే నైపుణ్యాలు ఉపయోగం లేకుండా పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. 50 ఏళ్ల నాటి నైపుణ్యాలను ఐటీఐల్లో నేర్పిస్తున్నారని, అప్ గ్రేడ్ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామని ప్రకటించారు. ఇందుకోసం టాటా సంస్థ సహకారం తీసుకుంటున్నామని వెల్లడించారు. విద్యార్థులు, నిరుద్యోగులను నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని వివరించారు. తన ఆలోచనల నుంచి వచ్చిందే ఏటీసీ సెంటర్స్ అని పేర్కొన్నారు. మేం పాలకులు, మీరు బానిసలు అనే ఆలోచన లేదు. మేం సేవకులం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. '40 లక్షల మంది యువతీ యువకులు ఉపాధి లేక రిక్రూట్‌మెంట్ బోర్డుల చుట్టూ తిరుగుతున్నారు. - మిగతా3లో



## గంగా మాత దత్తత పుత్రుడ్ని

- దేశ భవిష్యత్తులో వ్యవసాయానిదే కీలక పాత్ర
- వారణాసిలో తిరిగి గెలుపుపై మోదీ కృతజ్ఞతలు
- సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యం
- వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలు

# మండలిలో గుత్తాపై అవిశ్వాస తీర్మానం?



- కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మరో పొలిటికల్ ఫైట్
- ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రెడీ అవుతోన్న బీఆర్ఎస్ అధిష్టానం
- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడంతో మండలిలో గుత్తాపై అవిశ్వాస తీర్మానం వైపు బీఆర్ఎస్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం
- కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉంటున్న శాసన మండలి ఛైర్మన్ గుత్తా

హైదరాబాద్

అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మరో పొలిటికల్ ఫైట్‌కు తెలంగాణ శాసన మండలి వేదికకానుందా? ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ అధిష్టానం రెడీ అవుతోందా? అసెంబ్లీ ఎన్నికల - మిగతా3లో



## మండుతున్న కూరల ధరలు

- రెండు మూడు వందల్లో వారం సరిపడ కూరగాయలు వచ్చే.. ఇప్పుడు రెండు రోజులకు కూడా సరిపడా కూరగాయలు వచ్చేలా లేవు
- రూ. 500 తీసుకొని వెళ్తే ఐదు కూరగాయలు కూడా రావడం లేదు
- టమాట రూ. 100 మిర్చి రూ. 100 ఇంకే రూ. 200 ఇక్కడే అయిపాయే

# తెలంగాణ గవర్నర్‌గా కిరణ్ కుమార్ రెడ్డి?

- తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికలో ఓటమి చవిచూసిన కిరణ్ కుమార్‌రెడ్డి
- కిరణ్ కుమార్ రెడ్డి సేవలను వేరే విధంగా వినియోగించుకోవాలని భావిస్తున్న బిజెపితో పాటు చంద్రబాబు
- మూడేళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా వ్యవహరించిన ఘనత కిరణ్‌కు ఉంది
- కిరణ్ విషయంలో చంద్రబాబు సైతం సుముఖంగా ఉండడంతో ఆయన పేరును గవర్నర్ పోస్ట్ కు పరిశీలిస్తున్నట్లు సమాచారం
- ఉమ్మడి రాష్ట్రంపై కిరణ్‌కు మంచి పట్టు ఉంది
- ప్రస్తుతం తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళ సై తిరిగి రాజకీయాల్లో ప్రవేశించారు.
- కిరణ్ కుమార్ రెడ్డి గవర్నర్ అయితే బిజెపికి తప్పకుండా ప్రయోజనం చేకూరుతుదని భావన
- అందుకే కిరణ్ పేరు ఖరారు చేసినట్లు సమాచారం



# గంగా మాత దత్తత పుత్రుడ్ని




**వారణాసి:** గంగా మాత తనను దత్తత తీసుకుందని, తాను వారణాసివాసుల్లో ఒకరినయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మంగళవారంనాడు తొలిసారి పర్యటించారు. పీఎం-కిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20,000 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు, పేదలకు సంబంధించిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల్లో రికార్డు

ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నారు, ప్రపంచంలోనే అత్యధి సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. భారత ప్రజాజ్వామ్యం పటిష్టత యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆసాదరణ తీర్పునిచ్చారని కొనియాడారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవడమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు. 60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్రాట్రిక్ సాధించలేదని చెప్పారు.


దేశ భవిష్యత్తులో వ్యవసాయానిదే కీలక పాత్ర

ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేందుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు. సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, వ్యవసాయ ఎగుమతుల్లో ఎదురులేని స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్యాకేజీ ఫుడ్ గ్లోబల్ మార్కెట్‌లో ఇండియాను తిరుగులేని స్థాయికి తీసుకువెళ్లాలని, ప్రపంచంలో ప్రతి డైనింగ్ టేబుల్ వద్దకు మన భారతీయ ఫుడ్ ప్రొడక్ట్‌ను తీసుకువెళ్లాలన్నదే తన కల అని చెప్పారు.

**కిసాన్ సమ్మాన్ నిధి 17వ ఇన్‌స్టాల్‌మెంట్ విడుదల చేసిన ప్రధాని**

దేశ ప్రధానిగా వరుసగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం వారణాసిలో పర్యటించారు. వారణాసిలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 17వ ఇన్‌స్టాల్మెంట్‌ను విడుదల చేశారు. కృషి సఖీలకు ప్రధాని ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందచేశారు. కిసాన్ సమ్మాన్ నిధి కింద 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లో 20,000 కోట్లు జమ చేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకూ కోట్లాడి రైతుల బ్యాంక్ ఖాతాలకు రూ. 3.24 లక్షల కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశారని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఇక ప్రధాని మోదీ నేతృత్వంలో యూపీ దేశంలోనే వేగంగా ఎదుగుతున్న ఎకానమీగా ముందుకు సాగుతున్నదని యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ పేర్కొన్నారు. ప్రపంచంలో భారత్‌కు ప్రధాని మోదీ సరికొత్త గుర్తింపును తీసుకువచ్చారని ప్రశంసించారు.

## ఈ రాష్ట్రాల్లో వడగాలులు..




వానాకాలం వచ్చేసింది. పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. అదే సమయంలో పలురాష్ట్రాల్లో మాత్రం పరిస్థితి దారుణంగా ఉన్నది. జూన్ మాసం ముగింపునకు చేరుతున్నా చాలా ప్రాంతాల్లో వడగాలుల విధ్వంసం కొనసాగుతున్నది. దాంతో జనం ఎండవేడికి అల్లాడుతున్నారు. మరో వైపు కొండ ప్రాంతాల్లోనూ ఈ సారి వేడిగాలులు వీస్తూనే ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన వేడి, వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అలాగే, జమ్మూ, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, బీహార్, జార?ండ్‌లలో వేడిగాలులు కొనసాగుతాయని చెప్పింది. అయితే, దేశ రాజధాని ఢిల్లీలో ఉదయం 8.30 గంటలకు 38.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సోమవారం అత్యధికంగా ఢిల్లీలోని ఆయనగర్‌లో 46.4 డిగ్రీలు ఉష్ణోగ్రత రికార్డయ్యింది. ఢిల్లీతో పాటు పరిసర రాష్ట్రాల్లో హీట్ వేవ్ పరిస్థితులు కొనసాగుతాయని ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది. 19న ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో తీవ్ర వేడి, వడగాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. 18 నుంచి 19 వరకు బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో వెస్టన్ డిస్టబెన్స్ ప్రభావం కనిపిస్తుందని పేర్కొంది. అరేబియా సముద్రం నుంచి వీచే నైరుతి గాలుల కారణంగా.. వాతావరణం తేమగా ఉంటుందని చెప్పింది. పంజాబ్, హర్యానాలోని కొన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఈ నెల 19 నుంచి పంజాబ్, హర్యానాలలో వడగాలుల నుంచి కాస్త ఉపశమనం ఉంటుందని ఐఎండీ శాస్త్రవేత్త సోమా సేన్ తెలిపారు. రాబోయే రెండు రోజుల పాటు హిమాచల్‌లోని కొన్ని ప్రాంతాల్లో వేడిగాలుల వీస్తాయని పేర్కొంటూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 13న హిమాచల్‌ప్రదేశ్‌లో ఈ సీజన్‌లో అత్యధిక ఉష్ణోగ్రత 30.6 డిగ్రీలు నమోదైంది. ఉత్తర భారతదేశం, వాయువ్య హిమాలయ ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు సోమసేన్ తెలిపారు. వీటన్నింటి మధ్య ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మేఘాలయ, అసోం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్‌లో రానున్న మూడు నుంచి ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

# బీజేపీ అగ్రనేతల బృందంపై సొంత పార్టీ కేడర్ గరం గరం



**కోల్‌కతా :** సార్వత్రిక ఎన్నికల అనంతరం పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ కేడర్‌పై అధికార టీఎంసీ శ్రేణులు వరుస దాడులకు తెగబడ్డాయి. ఈ దాడులపై బీజేపీ అగ్రనాయకత్వం నలుగురు సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ విచారణ కమిటి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంది. ఆ క్రమంలో విచారణ బృందం ఎదుట బీజేపీ కేడర్ మంగళవారం ఆందోళనకు దిగింది. ఈ హింస జరుగుతున్న సమయంలో తమను రక్షించేందుకు రాష్ట్ర బీజేపీ నేతలు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించింది. ప్రత్యర్థులు.. తమను నివాసాల్లో నుంచి బయటకు బలవంతంగా లాక్కేళ్లుతున్నా.. సొంత పార్టీలోని నాయకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని మండిపడింది. సొంత పార్టీ నేతల వల్లే తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని సదరు విచారణ కమిటీ ముందు బీజేపీ కేడర్ ఆందోళన వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు వివిధ దశల్లో జరిగాయి. ఈ ఎన్నికల అనంతరం పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.. ప్రత్యర్థి పార్టీ బీజేపీ కేడర్ లక్ష్యంగా దాడులకు తెగబడింది. ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. విప్లవ్ దేవ్ కన్వీనర్‌గా ముగ్గురు సభ్యులు రవి శంకర్ ప్రసాద్, రాజ్యసభ సభ్యులు బ్రిజ్ లాల్, కవిత పాటిదార్‌లతో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. సదరు కమిటీ పశ్చిమ బెంగాల్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న ప్రాంతాల్లో పర్యటిస్తుంది. అందులోభాగంగా ఆ కమిటీ మంగళవారం దక్షిణ 24 పరిగణాల జిల్లాలోని అమటాలాలో పర్యటించింది. ఆ క్రమంలో ఆ బృందం ఎదుట బీజేపీ కేడర్ తమ నిరసన తెలియజేసింది. మరోవైపు ఈ బృందం కన్వీనర్ విప్లవ్ దేవ్ మాట్లాడుతూ.. ప్రత్యర్థి పార్టీలపై దాడి చేసే ఇటువంటి వైఖరిని అధికార టీఎంసీ ఎంత త్వరగా మార్చుకుంటే అంత మంచిదంటూ ఆ పార్టీకి హితవు పలికారు. ఇక ఈ ఘటనపై అధికార టీఎంసీ నేత శంతాను సేన్ తనదైన శైలిలో స్పందించారు. బీజేపీ కేడర్.. నిరసనకు దిగిందంటే ఆ పార్టీ నేతలతో సంబంధాలు తెగతెంపులు చేసుకున్నట్లేనని స్పష్టం చేశారు. ఇంకోవైపు ఈ హింసతో బాధితులుగా మారిన వారితో గవర్నర్‌ను కలిసేందుకు ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ సువేందో అధికారి ఇటీవల రాజ్‌భవన్‌కు వెళ్లారు. అయితే ఆయన్ని రాజ్‌భవన్‌లోకి పోలీసులు అనుమతించ లేదు. తాజాగా రాజ్‌భవన్ నుంచి పోలీసులు వెళ్లి పోవాలంటూ.. పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్ బోస్ కీలక ఆదేశాలు జారీ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందో అధికారిని రాజ్‌భవన్ బయటే నిలిపి వేయడంతోనే గవర్నర్ ఈ విధంగా ఆదేశించారనే ఓ చర్చ సైతం నడుస్తుంది. అయితే రాజ్‌భవన్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉందని అందుకే.. సువేందో అధికారిని గవర్నర్‌తో భేటీకి అనుమతించలేదని పోలీస్ శాఖ స్పష్టం చేసిన విషయం విధితమే.

## అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధం..
## ఈసారి ప్రభుత్వం మాదే : భూపిందర్ హుడా




అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించబోతున్నదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు భూపిందర్ సింగ్ హుడా ధీమా వ్యక్తంచేశారు. లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా భారీ స్పందన కనిపించిందని, రాష్ట్రంలో బీజేపీ పాలనతో ప్రజలు విసిగిపోయారనడానికి ఇదే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తాము భారీ మెజారిటీ విజయం సాధించబోతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని హుడా చెప్పారు. అయితే హర్యానాలో తాము ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కూటమి అనేది కేవలం జాతీయ ఎన్నికల కోసం మాత్రమే ఏర్పాటైందని, అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఒంటరిగా బరిలో దిగుతామని ఆయన చెప్పారు. కాగా, ఈ ఏడాది ఆఖరులో హర్యానా అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రస్తుతం అక్కడ బీజేపీ ప్రభుత్వం ఉంది.

## వయనాడ్ బరిలో ప్రియాంక గాంధీ : బీజేపీ విమర్శలకు కాంగ్రెస్ కౌంటర్



ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో దిగుతున్నారు. రాహుల్ గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి వైదొలగనుండటంతో అక్కడ జరిగే ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీని బరిలో దింపేందుకు పార్టీ అగ్రనాయకత్వం సిద్ధమైంది. ప్రియాంక గాంధీని వయనాడ్ నుంచి పోటీ చేయించడంపై బీజేపీ భగ్గుమంది. కాంగ్రెస్ పార్టీ వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తోందని, మరో స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం దాచి ఒకరి తర్వాత మరొక కుటుంబసభ్యులను వయనాడ్ ప్రజలపై రుద్దుతుండటం సిగ్గుచేటని మాజీ కేంద్ర మంత్రి, బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ప్రజలకు ఇలా ద్రోహం చేయడం వల్లే రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మూడోసారి ఓటమిని మూటగట్టుకుందని వ్యాఖ్యానించారు. అయితే చంద్రశేఖర్ విమర్శలను కాంగ్రెస్ నేత పవన్ ఖేరా తోసిపుచ్చారు. ఒక్కసారి ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేశారో గుర్తుతెచ్చుకోవాలని అన్నారు. 2014లో వారణాసి నుంచి కూడా పోటీ చేస్తాననే విషయం వదోదర ఓటర్లకు తెలియకుండా ప్రధాని నరేంద్ర మోదీ మభ్యపెట్టారా అని ఆయన ప్రశ్నించారు.

### 24 లక్షల మంది భవితవ్యం ఆందోళనకరమైనా
# ప్రధాని 'మౌన ముద్ర'



ఎంబీబీఎస్ సహా పలు వైద్య విద్యాకోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే 'నీట్ యూజీ-2024'లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ప్రధాని నరేంద్రమోదీ ఎందుకు 'మౌనం'గా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. పరీక్షా పత్రాల లీకేజీకి వ్యతిరేకంగా సమర్థవంతమైన విధానాలు రూపొందించాలని కోరుతూ పార్లమెంట్ లోనూ, పార్లమెంట్ బయటా యువత పక్షాన వాణి వినిపిస్తాం అని మంగళవారం 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికపై ఒక పోస్టు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు బీహార్, గుజరాత్, హర్యానా రాష్ట్రాల్లో పరీక్షల్లో 'వ్యవస్థీకృత అవినీతి' చోటు చేసుకుందని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పరీక్షా పత్రాల లీకేజీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు కేంద్రంగా నిలిచాయని ఎద్దేవా చేశారు. 'నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం ఆందోళనకరంగా మారుతున్నా ప్రధాని నరేంద్రమోదీ సహజ సిద్ధంగా మౌనం పాటిస్తున్నారు' అని 'ఎక్స్'లో హిందీలో రాశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు పరీక్షా పత్రాల లీకేజీకి కేంద్రంగా మారాయనడానికి ఆ రాష్ట్రాల్లో జరుగుతున్న అరెస్టులే నిదర్శనం అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వివిధ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు తీసుకొచ్చి యువత భవిష్యత్‌కు బాటలు వేస్తామని కాంగ్రెస్ పార్టీ తన లోక్ సభ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొంది. యువత వాణిని వినిపించేందుకు, వారి భవిష్యత్ కోసం కఠిన విధానాలు రూపొందించేందుకు కేంద్రంపై విపక్ష పార్టీగా ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. నీట్ యూజీ -2024 నిర్వహణలో '0.001 శాతం' నిర్లక్ష్యం జరిగినా సహించే ప్రసక్తి లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.

## 0.001 నిర్లక్ష్యం ఉన్నా వెంటనే పరిష్కరించాలి..
## ఎన్‌టీఏపై మండిపడిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ:** వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశం కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన 'నీట్' పరీక్షల్లో అవకతవకలు జరగడం, పేకర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. పరీక్షలు నిర్వహిస్తున్న జాతీయ పరీక్ష మండలిపై మండిపడింది. నీట్-యూజీ, 2024 పరీక్షల్లో ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా దాన్ని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. పరీక్షలు నిర్వహిస్తున్న సంస్థగా ఎక్కడ నిర్లక్ష్యం ఉన్నా న్యాయంగా వ్యవహరించాలని, తప్పిదం జరిగితే జరిగిందని అంగీకరించాలని, చర్యలు తీసుకున్నామని వివరించాలని ఎన్టీఏకు న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, ఎస్‌వీఎన్ భట్టితో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదని, పరీక్షలు నిర్వహిస్తున్న ఏజెన్సీగా ఎన్‌టీఏ న్యాయబద్ధంగా వ్యవహరించాలని ధర్మాసనం పేర్కొంది. "పొరపాటు జరిగితే కనీసం ఫలానా చర్య తీసుకున్నామని చెప్పినా అది మీ పనితీరుపై విశ్వాసాన్ని కలిగిస్తుంది. ఎన్టీఏ నుంచి సకాలంలో సరైన చర్యలను ఆశిస్తున్నాం" అని తెలిపింది. తదుపరి విచారణను జూలై 8వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్షను గత మే 5న దేశవ్యాప్తంగా ఉన్న 4,750 కేంద్రాల్లో నిర్వహించగా, 24 లక్షల మంది హాజరయ్యారు. జూన్ 14న ఫలితాలు వెలువడతాయని అంచనా వేసినప్పటికీ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన జూన్ 4వ తేదీన ఫలితాలను ప్రకటించారు. పరీక్ష పేపర్లు దిద్దడం ఇంతకుముందే పూర్తి కావడంతో ఫలితాలను విడుదల చేశారు. అయితే, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రం ముందుగానే లీక్ అయిందని, పలు చోట్లు అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఎంబీబీఎస్, ఇతర కోర్సులలో అడ్మిషన్ కోసం పరీక్షలు రాసిన 1,563 మంది అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను రద్దు చేస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం, ఎన్‌టీఏ గత గురువారంనాడు విన్నవించాయి.

# ఫీజుల మోత!

-మొదటిపేజీ తరువాయి

యాజమాన్యాలు మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నా. లోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయి.హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు ఇరుకైన భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. 90 శాతం స్కూళ్ల పరిస్థితి ఇలాగే ఉంది. ఇరుకైన గదుల్లోనే తరగతులు జరుగుతున్నాయి. అందులోనూ సెక్షన్ వారీగా విభజిస్తూ భవనమంతా పిల్లలతో కిక్కిరిసిపోయి ఉంటున్నాయి. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం. వాటితోనే మానసికోల్లాసం కలుగుతుందని, దేహధారుఢ్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ పెడచెవిన పెట్టేస్తున్నారు. ఎక్కువ సమయం స్కూల్ లోనే గడిపేస్తూ పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఎంతసేపు చదువే ముఖ్యం అన్నట్లు పాఠశాలలు వ్యవహరిస్తున్న తీరు ఉంటోంది. క్రీడా వసతులు లేక పలు రకాల ఆటలపై మక్కువ ఉండే విద్యార్థులు కూడా వెనకడుగు వేసే పరిస్థితులు ఉంటున్నాయి.ఓవైపు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు?. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఐదో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు కొన్ని రకాల ప్రయోగత్మక (సైన్స్) పాఠాలు ఉంటాయి. వీటికి థియరీ క్లాసులు మాత్రమే చెబితే సరిపోదు. తప్పనిసరిగా ల్యాబ్ పాఠాలు ఉండాలి.అందులో మెరుగైన బోధన పరికరాలు ఉండేలా చూసుకోవాలి. దీనికంటూ ఓ ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. కానీ చాలా ప్రైవేటు బడుల్లో ఇలాంటి వాటికి చోటు ఉండటం లేదు. ఈ విషయంలో ప్రభుత్వ బడులు ముందంజలో ఉంటున్నాయి.ప్రతి బడిలోనూ గ్రంథాలయం ఉండాలి. చాలా బడుల్లో నామమాత్రంగా సింగిల్ రూమ్ లోనే ఏర్పాటు చేస్తూ? లెక్కలు చూపించుకుంటున్నారు. కొన్నింటిలో వాటి జాడే ఉండటం లేదు. ప్రైవేటు బడుల్లో అతిపెద్ద సమస్య శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవటం?! వందలాది మంది విద్యార్థులు ఒకే భవనంలో ఉంటున్నప్పటికీ? వారి సంఖ్యకు అనుగుణంగా వీటి నిర్మాణాలు ఉండటం లేదు. ఫ్లోర్ల వారీగా ఏర్పాటు చేస్తున్నప్పటికీ? ఇవి ఏ మాత్రం సరిపోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బాలికలు చాలా సమస్యలను ఫేస్ చేస్తున్నారుచాలా ప్రైవేటు పాఠశాలలకు శాశ్వత భవనాలు ఉండటం లేదు. అద్దెకు భవనాలు తీసుకుంటూ నడిపిస్తున్నారు. గాలి, వెలుతురు కూడా సరిగా లేని బడులు చాలాచోట్ల దర్శనమిస్తున్నాయి. కొన్ని బడులకు ఫైర్ సెఫ్టీ సర్టిఫికెట్ లు కూడా ఉండటం లేదు.ప్రైవేట్/ కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా డొనేషన్ పేరుతో రాబడుతున్నారు. దీనికి సంబంధించి ఏ ఒక్క కాగితం కూడా ఉండదు. కేవలం స్కూల్ ఫీజుకు మాత్రం రశీదులు ఇస్తున్నారు. చట్ట ప్రకారం? డొనేషన్ లు తీసుకోవటం నిషేధం. కానీ దాదాపు అన్ని ప్రైవేటు బడులు? డొనేషన్ల పేరుతో కోట్ల రూపాయలను వెనక్కి వేసుకుంటున్నాయి.ఓవైపు డొనేషన్లు.. మరోవైపు ఫీజులు వసూలు చేసుకుంటూనే? అందులో పని చేసే టీచర్లకు మాత్రం అంతంతే అన్నట్లు జీతాలను చెల్లిస్తున్నారు. బీఈడీ, పీజీలు చేసి నైపుణ్యం ఉన్న టీచర్లకు కూడా తక్కువ జీతాలే ఇస్తున్నారు. కొన్ని ప్రీ ప్రైమరీ స్కూళ్లలో 5 నుంచి 15 వేల జీతంతోనే పలువురు టీచర్లు పని చేస్తున్నారు. ప్రైమరీ, హై స్కూల్ కు భోదించే టీచర్లకు రూ. 15 నుంచి రూ. 30 వేల లోపే చెల్లిస్తున్నారు. కొన్ని కార్పొరేట్ స్కూళ్లలో పని చేసే టీచర్లకు మాత్రం? రూ. 30 వేలకు జీతం ఇస్తున్న పరిస్థితులు ఉన్నాయి.చాలా బడుల యాజమాన్యాలు సకాలంలోనే విద్యార్థులు నుంచి ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ టీచర్లకు మాత్రం సకాలంలో ఇవ్వటం లేదు. నెల పూర్తి అయిన వారం నుంచి పది రోజులలోపు చెల్లిస్తున్నారు. ప్రైవేటు బడుల్లో పని చేసే చాలా మంది టీచర్లకు పీఎఫ్, ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కూడా ఉండటం లేదు. కనీసం వీరి సమస్యల గురించి మాట్లాడే పరిస్థితి కనిపించటం లేదు. ఇక వేసవి సెలవులు వస్తే పూర్తిగా జీతాలు ఉండవు. ఈ టైంలో టీచర్ల చెప్పలేనన్నీ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. మెయిన్ బ్రాంచ్ ఒక చోట ఉంటే?ఆ క్యాంపస్ కు అనుగుణంగా మరికొన్ని బడులు ఉంటున్నాయి. వీటిని ఒలంపియాడ్, టెక్నో, డిజిటల్, ఇంటర్నేషనల్, ఫౌండేషన్ వంటి రకరకాల పేర్లతో నడిపిస్తున్నారు.ఒక్కో క్యాంపస్ లో ఒక్కో విధంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. చట్టప్రకారం? ఇలాంటి తోక పేర్లతో పాఠశాలలను నిర్వహించవద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ తమను ఆపేది ఎవరన్నట్టు? పలు ప్రైవేటు బడుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ముందుకెళ్తున్నాయి. పేరెంట్స్ కమిటీలు పేరుకే అన్న చందంగా మిగిలిపోతున్నాయి.ప్రైవేటు బడుల నిర్వహణ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆశించిన మేర అమలు కావటం లేదు. ఫీజుల నియంత్రణ నుంచి బడుల్లో మౌలిక వసతులు, టీచర్ల నియాకం వరకు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభం దశలోనే తనిఖీలు కాకుండా? నిరంతరం జరిపేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రైవేటు బడులపై నిఘా వ్యవస్థ ఉండాలని? యథేచ్ఛగా ఫీజులు వసూలు చేసే బడులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రైవేటు బడుల్లో మౌలిక వసతుల కల్పనపై హిందుస్థాన్ టైమ్స్ తెలుగుతో ఉస్మానియా వర్శిటీ విద్యార్థి సంఘ నాయకుడు చటారి దశరథ్ మాట్లాడారు. ప్రైవేటు బడులు ఇష్టారాజ్యాంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. డొనేషన్లపై నిషేధం ఉన్నప్పటికీ?. భారీ స్థాయిలో తీసుకుంటున్నారని చెప్పారు. ప్రైవేటు బడుల ప్రాంగణంలో బుక్స్, స్టేషనరీ అమ్మవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ? చాలా బడులు ఈ తంతును కొనసాగిస్తున్నాయని తెలిపారు."హైదరాబాద్ నగరంలో ప్రైవేటు బడుల నిర్వహణ దారుణంగా ఉంటోంది. ఇరుకైన భవనాల్లో తరగతులు నిర్వహిస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస మౌలిక వసతులు కూడా కల్పించటం లేదు. టెట్ అర్హత సాధించిన వారినే టీచర్లుగా రిక్రూట్ చేసుకోవాలి. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. ప్రైవేటు టీచర్లు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి పే స్కేల్ అమలు చేయాలి. ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కల్పించాలి. నిబంధనలు పాటించని స్కూళ్ల అనుమతులను రద్దు చేయాలి. ఫీజుల దోపిడిని నియంత్రించేందుకు సమగ్రమైన చట్టం తీసుకురావాలి" అని దశరథ్ అభిప్రాయపడ్డారు.

# మండలిలో గుత్తాపై అవిశ్వాస తీర్మానం?

-మొదటిపేజీ తరువాయి



ఫలితాలతో పోల్చితే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడంతో మండలిలో గుత్తాపై అవిశ్వాస తీర్మానం వైపు బీఆర్ఎస్ మొగ్గ చూపుతున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉంటున్న శాసన మండలి చైర్మన్ గుత్తాకు వ్యతిరేకంగా అవిశ్వాసం నెగ్గితే రాజకీయంగా పైచేయి చాటుకోవచ్చని బీఆర్ఎస్ అధిష్టానం ఉవ్విళ్లూరుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో శాసన మండలిలో తమ బలాన్ని పెంచుకునేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ కు సన్నద్ధమవుతోందన్న టాక్ వినిపిస్తోంది. మొత్తానికి మండలి ఛైర్మన్ గుత్తాపై బీఆర్ఎస్ పెట్టనున్న అవిశ్వాస తీర్మానం, దీన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ అనుసరించనున్న వ్యూహాలు.. తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి.. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పై బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారన్న వార్తలు రావడంతో కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైంది. మండలి చైర్మన్ పై బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం పెడితే ఆ పార్టీకి ఉన్న సంఖ్యా బలంతో తేలికగా నెగ్గుతుంది. సభలో బీఆర్ఎస్ ఆధిపత్యాన్ని గండి కొట్టేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష వైపు మొగ్గ చూపుతోంది. బీఆర్ఎస్ నుంచి 14 మంది ఎమ్మెల్సీలను చేర్చుకుంటే మండలిలో కాంగ్రెస్ సంఖ్యాబలం 20కి చేరుకుంటుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మొత్తం మీద మండలి చైర్మన్ గుత్తాపై పెట్టానున్న అవిశ్వాస తీర్మాన రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవిశ్వాస తీర్మానాలతో అన్నింటిని కైవసం చేసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికలు విజయ దుందిభీ మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఆశించిన పెర్ఫామెన్స్ ప్రదర్శించలేకపోయింది. మరోవైపు బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాకుండా కాంగ్రెస్ ఖంగు తినిపించింది. శాసనసభలో బలం లేకపోయినా.. పెద్దల సభ శాసనమండలిలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని బిఆర్ఎస్ భావిస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్, బిజెపిల వైపు గోడ దూకేందుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉండడం, పార్లమెంట్ ఎన్నికల టైంలో సుఖేందర్ రెడ్డి కొడుకు అమిత్ రెడ్డి కాంగ్రెస్ చేరడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలవేళ బీఆర్ఎస్‌లోని గుత్తా అనుచరులు మొత్తం గంపగుత్తగా కాంగ్రెస్ చేరారు. తొలుత అమిత్ రెడ్డి నల్గొండ, భువనగిరి నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఆశించగా.. ఉమ్మడి జిల్లాకు చెందిన పార్టీ మాజీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పెద్దలకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుఖేందర్ రెడ్డి.. కేసీఆర్, బీఆర్ఎస్‌పై ఫైర్ అయ్యారు. కేసిఆర్ చెప్పుడు మాటలు వినడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలయ్యామని ఎంపీ ఎన్నికల సమయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. ఈ పరిణామాల నేపథ్యంలో సుఖేందర్ రెడ్డిని చైర్మన్ పదవి నుంచి దింపాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు పొలిటికల్ సర్కిల్స్ లో టాక్. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌లో నెగ్గడం ద్వారా అధికార కాంగ్రెస్‌ను ఇరకాటంలో పడేయవచ్చునే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతోందట. గుత్తాపై అవిశ్వాస తీర్మానంలో నెగ్గితే ఓ రకంగా రేవంత్ రెడ్డి దూకుడుకు చెక్ పెట్టినట్టేనని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి..తెలంగాణ శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా, ప్రస్తుతం రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ రెండు మినహాయిస్తే ప్రస్తుతం మండలిలో 38 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. మండలి చైర్మన్ పదవి నుంచి దింపడానికి మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మెజార్టీ ఉండాలి. ప్రస్తుతం 27 మంది సభ్యులు అవిశ్వాసానానికి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ పక్షాన 31 మంది ఎమ్మెల్సీలు ఉన్నట్టు మండలి రికార్డులు చెప్తున్నాయి. కానీ దామోదర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీగా గెలిచారు. చైర్మన్ సుఖేందర్ రెడ్డితో కలిపితే కాంగ్రెస్ సంఖ్య ఆరుకు పెరిగింది. వీరిని మినహాయిస్తే బీఆర్ఎస్ తరఫున 26 మంది ఉంటారు. ఎంఐఎంకు ఇద్దరు ఎమ్మెల్సీలు ఉండగా, బీజేపీ కి ఒకరు ఉన్నారు. టీచర్ ఎమ్మెల్సీలు ఇద్దరు ఓటింగ్ కు దూరంగా ఉండే అవకాశం ఉంది.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి శాసనసభలో తిరుగులేని బలం ఉన్నా.. మండలిలో మాత్రం బీఆర్ఎస్ పార్టీదే పైచేయిగా ఉంది. పలు కీలక బిల్లుల ఆమోదం, ఇతర అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అడ్డంకిగా మారే పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శాసనమండలిలో 'ఆపరేషన్ ఆకర్ష కు సిద్ధమవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. రాష్ట్రం ఏర్పడినపుడు శాసనసభలో బీఆర్ఎస్ కు తిరుగులేని బలం ఉన్నా.. శాసన మండలిలో మాత్రం కాంగ్రెస్‌దే ఆధిపత్యం ఉండేది. అప్పట్లో.. అధికార బీఆర్ఎస్? మండలిలోని మెజారిటీ కాంగ్రెస్ ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకుంది

# మండుతున్న కూరల ధరలు

హైదరాబాద్ : ఏమే.. ఓ రెండు వందలు ఇవ్వు మార్కెట్‌కు వెళ్లివస్తా.. ఇంకో వంద ఎక్కువ ఇవ్వు ఏమైనా ఫ్రూట్స్ తీసుకొని వస్తాను అంటే భార్య పప్పు డబ్బాలో దాచిన డబ్బులు ఇచ్చేది. ఓ వారం మొత్తం సరిపడా కూరగాయలు వచ్చేవి. రెండు మూడు వందల్లో వారం సరిపడ కూరగాయలు వస్తే.. ఇప్పుడు రెండు రోజులకు కూడా సరిపడా కూరగాయలు వచ్చేలా లేవు. ఐదు వందలు తీసుకొని మార్కెట్ కు వెళ్తే వామ్మో ఇప్పుడే వచ్చామే అప్పుడే పర్స్ ఖాళీ అయిందా? ఇంటికి వెళ్తే నా పెళ్లం ఈ డబ్బులు నేనే ఏదో చేశాను అనుకుంటది అని భయపడే పరిస్థితి తెచ్చాయి కూరగాయలు.కాస్త చదవడానికి మీకు ఎలా అనిపించినా.. నిజంగా ఇదే కదా ప్రస్తుతం కూరగాయల వల్ల మీ పరిస్థితి. రూ. 500 తీసుకొని వెళ్తే ఐదు కూరగాయలు కూడా రావడం లేదు. టమాట రూ. 100 మిర్చి రూ. 100 ఇంకే రూ. 200 ఇక్కడే అయిపా యే. మరి మిగిలిన కూరగాయలు తీసుకొనేది ఎలా అని ముక్కున వేలు వేసుకొని వచ్చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సరైన వర్షాలు పడటం లేదు. ఇప్పటి కీ ఎండలు మండుతున్నాయి. దీనితో కూరగాయల సాగు పైనా ప్రభావం చాలా పడింది. దీంతో కూరగాయలు మార్కెట్ లోకి తక్కువ వస్తున్నాయి. చాలా చోట్ల భూగర్భ జలాలు అడుగంటిపోయాయి గణనీయంగా కూరగాయల దిగుబడి తగ్గింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో అన్ని రకాల కూరగాయాల ధరలు నలభై శాతం పెరిగాయి.. పచ్చి మిర్చి కిలోకి వంద, చిక్కుడు కిలో కి నూట



ఇరవై, క్యారెట్ వంద, కాకరకాయ తొంభై , కాలిఫ్లవర్ ఎనభై, అకుకూరలు కిలోకి డెబ్బై గా ఉంటే మార్కెట్ రూ. 500 లతో అవుతుంది అంటారా?? గతంలో మూడు వందల రూపాయల కూరగాయలు కొనుగోలు చెస్తే వారం రొజులకి సరిపడేది కదా. కానీ.. ఇప్పుడు కనీసం రెండు రోజులకి కూడ సరిపోవడం లేదు కదా..ఈధరలు మరింత పెరిగే అవకాశం వుందంటున్నారు వ్యాపారస్థులు. కొత్త పంట చేతికి వస్తే సామాన్యుడి జేబు నిండుగా ఉంటూనే కూరగాయల సంచి కూడా నిండుగా ఉంటుంది. లేదా జేబు ఖాళీనే, సంచి ఖాళీనే. మొత్తం మీద ఇప్పటికే ఎండ తీవ్రత ఉంది. దీంతో కొత్త పంట సాగు చేయడం కష్టమే. వర్షాలు కొట్టకపోతే కూరగాయల ధరలు మరింత పెరిగే అవకాశం కూడా ఉంది. సో కాస్త గుండె పదిలం చేసుకోండి.

## తెలంగాణ గవర్నర్‌గా కిరణ్ కుమార్ రెడ్డి?



హైదరాబాద్ : ఈ ఎన్నికల్లో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఓడిపోయారు. రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి చేతిలో 76 వేల ఓట్లతో ఓటమి చవిచూశారు. బిజెపి నుంచి ఆరుగురు పోటీ చేయగా.. ముగ్గురుకి ఓటమి ఎదురైంది. అందులో కిరణ్ కుమార్ రెడ్డి ఒకరు. అయితే రాజంపేట నియోజకవర్గం క్రిటికల్ అని తెలిసినా కిరణ్ రంగంలోకి దిగారు. అయితే ఆయన ఓడిపోయినా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చింది. ఏపీలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. అటు సోదరుడు కిషోర్ ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఇటువంటి తరుణంలో కిరణ్ కుమార్ రెడ్డి సేవలను వేరే విధంగా వినియోగించుకోవాలని బిజెపితో పాటు చంద్రబాబు భావిస్తున్నారు.చిత్తూరు జిల్లాలో నల్లారి కుటుంబానికి ప్రత్యేక రాజకీయ నేపథ్యం. సుదీర్ఘకాలం ఆ కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగింది. తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన కిరణ్ పలుసార్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెక్ చెప్పడంతో ఎప్పుడూ మంత్రి పదవి దక్కలేదు. రాజశేఖర్ రెడ్డి రెండోసారి అధికారంలోకి వచ్చిన తరుణంలో.. అనూహ్యంగా స్పీకర్ పదవి కిరణ్ కుమార్ రెడ్డికి వరించింది. 2010లో రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో రోశయ్య సీఎం అయ్యారు. కొద్ది రోజులకే ఆయనను మార్చి స్పీకర్ గా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ హై కమాండ్ అవకాశం ఇచ్చింది. మూడేళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా కిరణ్ వ్యవహరించారు. ఉమ్మడి ఏపీకి ఆయనే చివరి సీఎం.రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీతో విభేదించారు కిరణ్ కుమార్ రెడ్డి. సమైక్యాంధ్ర పార్టీని స్థాపించారు. 2014ఎన్నికల్లో పోటీ చేశారు. ఒక్క స్థానాన్ని కూడా గెలవలేకపోయారు. అయితే ఓట్లు చీల్చి వైసిపి ఓటమికి కారణమయ్యారు. అక్కడ నుంచి పొలిటికల్ గా సైలెంట్ అయ్యారు. 2019 ఎన్నికల్లో సైతం కనిపించలేదు. కానీ ఈ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరారు. కానీ ఎక్కువ రోజులు అక్కడ ఇమడ లేకపోయారు. బిజెపి హై కమాండ్ పెద్దల పిలుపు మేరకు ఆ పార్టీలో చేరారు. ఏపీలో పొత్తుల్లో భాగంగా రాజంపేట ఎంపీ స్థానం నుంచి పోటీ చేశారు. వైసీపీ అభ్యర్థి మిధున్ రెడ్డికి గట్టి పోటీ ఇచ్చారు. అయితే అటు కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం, ఇటు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విజయం సాధించడంతో కిరణ్ కు మంచి ఛాన్స్ ఇవ్వాలని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు. కిరణ్ విషయంలో చంద్రబాబు సైతం సుముఖంగా ఉండడంతో ఆయన పేరును గవర్నర్ పోస్ట్ కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి రాష్ట్రంపై కిరణ్ కు మంచి పట్టు ఉంది. ప్రస్తుతం తెలంగాణ గవర్నర్ గా ఉన్న తమిళ సై తిరిగి రాజకీయాల్లో ప్రవేశించారు. తమిళనాడు రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. తెలంగాణలో బిజెపి ఎనిమిది ఎంపీ సీట్లను గెలుచుకుంది. ఈ తరుణంలో రాష్ట్రంపై సమగ్ర అవగాహన ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గవర్నర్ అయితే బిజెపికి తప్పకుండా ప్రయోజనం చేకూరుతుంది. అందుకే కిరణ్ పేరు ఖరారు చేసినట్లు సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## మేం పాలకులం కాదు... సేవకులం



-మొదటిపేజీ తరువాయి

సర్టిఫికెట్ ఉంటే సరిపోదు సాంకేతిక నైపుణ్యం ఉండాలి. సాంకేతిక నైపుణ్యం ఉంటే ఉపాధి లభిస్తుందని విశ్వసిస్తా. సర్టిఫికెట్స్ జీవన ప్రమాణాలు పెంచవు. గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లకుండా ప్రభుత్వం ఉపాధి గ్యారంటీ ఇస్తుంది. టాటా సంస్థ సహకారంతో సాంకేతిక నైపుణ్యాల కోసం రూ.2,324 కోట్లతో 65 ఐటీఐలు ఐటీసీలుగా మారుస్తున్నాం. విద్యార్థుల శిక్షణ కోసం ముందుకు వచ్చిన టాటా యాజమాన్యానికి ధన్యవాదాలు. ఐటీ రంగంలో ప్రపంచంలో తెలుగు వారు పోటీ పడుతున్నారు. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడమే మా బాధ్యత. రాష్ట్రంలో గల 65 ఐటీఐలను అధునాతనంగా తీర్చిదిద్దుతాం. నైపుణ్యాలను నేర్పించి నిరుద్యోగులకు భరోసా కల్పిస్తాం. విద్యార్థిని విద్యార్థులు ఐటీఐల్లో చేరాలి. ఈ శాఖ తన వద్ద ఉంటుంది. నేనే స్వయంగా పర్యవేక్షిస్తా. ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తా అని' సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మార్చాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక (షార్ట్ టర్మ్) కోర్సుల్లో శిక్షణ అందిస్తారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.307.96 కోట్లు (13.26 శాతం) కాగా టీటీఎల్ వాటా రూ.2016.25 కోట్లు (86.74). ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఈ ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి. ఏటీసీల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయని అధికారులు తెలిపారు.

65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల లాంగ్ టర్మ్ కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల షార్ట్ టర్మ్ కోర్సుల్లో శిక్షణ అందిస్తారు. గత పదేండ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేండ్లలో 4 లక్షల మంది శిక్షణ అందిచనున్నారు.

# మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి





- వంటగదుల్లో పరిశుభ్రత పాటించాలి
- జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. మంగళవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా నేరడిగొండ మండలం కోర్టికల్ (బి), మండల కేంద్రంలోని హైస్కూల్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ లలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి, రుచికరమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ఆన్నారు. వర్షాకాలం లో జాగ్రత్తలు తీసుకోవాలి ఆన్నారు. విద్యాబోధన విద్యార్థుల ప్రగతి పై దృష్టి కేంద్రీకరించి ప్రతీ నెల మూడవ శనివారం పిటిఎం కార్యక్రమాన్ని నిర్వహించాలని, పేరెంట్స్ , టీచర్ సమావేశా లలో విద్యార్థుల విద్యా మానసిక సామర్థ్యాలను పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని , పరిసరాలు, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆన్నారు. కోరిటికల్(బి) , నేరడిగొండ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వార చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు. విద్యార్థుల మెజర్మెంట్ ( కొలతల) ప్రకారం యూనిఫాం కుట్టాలని, ఈ సందర్భంగా కొరిటికల్ బి మండల ప్రాథమిక పాఠశాల లో ఏకరూప దుస్తుల పంపిణీలో కొలతల ప్రకారం యూనిఫాం కుట్టనందున అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయురాలు అనిత ని విద్యార్థులకు ఏం బోధిస్తున్నారు, పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా, తదితర వివరాలు అడిగి తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పించడం జరిగిందని, ఎక్కువ సంఖ్యలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చెర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వందశాతం అడ్మిషన్లు జరగాలని తెలిపారు . అలాగే పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలి తెలిపారు. విద్యార్థులతో మట్లాడుతూ మధ్యాహ్నం భోజనం ఎలా ఉంది, కోడి గ్రుడ్లు వారానికి ఎన్నిసార్లు ఇస్తున్నారు, టీచర్లు పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పద్మా , తహసిల్దార్ సంతోష్ రెడ్డి, ఆర్అండ్ బి అధికారి, అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్, సీడీపీఓ, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# చినుకు జాడేది!

- మబ్బులే తప్ప వర్షం పడని వైనం.
- జూన్ లోనూ తప్పని ఒక్క ఫోత
- ఎంతకి తగ్గని పగటి ఉష్ణోగ్రతలు



**గోదావరిఖని :** వానకాలం వచ్చినా మబ్బులే తప్ప చినుకు జాడలేదు. ప్రస్తుతం పెద్దపెల్లి జిల్లాలో విభిన్న వాతావరణం నెలకొంది. అటు వ్యవసాయానికి అవసరమైన వర్షాలు కురువకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. అసలైన తొలకరి పలకరింపు కోసం రైతులు ఆశగా ఎదురుచూ స్తున్నారు. గతెడాది జూన్ లో ఒక మోస్తారుగా వర్షాలు పడ్డాయి, ఆరంభంలోనే వరుణుడు కొంత కరుణించడంతో రైతులు ఉత్సాహంగా ఖరీఫ్ సాగు పనులు చేపట్టారు. కానీ... ఈ ఏడాది వరుణుడి జాడ కనిపించడం లేదు. జూన్ మూర్ఘశిర కార్తె సగం కోటి కాలం గడిచిన నైరుతి రుతుప వనాల ప్రభావం ఎక్కడ కాన రావడం లేదు. వర్షాలతో చల్లబడాల్సిన వాతావరణం భానుడి భగ భగాలతో మండిపోతుంది. ఏప్రిల్, మే నెలల్లో సూర్య ప్రతాపంతో అల్లాడిన ప్రజలు... జూన్, లో వర్షాలతో కొంత సేద తేరచ్చని, ఆశించారు. కానీ అది నిరాశ అవుతుంది. దట్టమైన మబ్బులు పడుతున్నా. గాలి దుమారంతో కూడిన చిరుజల్లులే పడుతున్నాయి తప్ప ఇప్పటివరకు భారీ వర్షం నమోదైన దాఖలు లేవు. అయితే రోజురోజుకు ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతున్నాయి. మండే ఎండలకు ఊకపోత తోడవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరగడమే కాక రాత్రిపూట కూడా వాతావరణం వేడి గానే ఉంటుంది. జూన్ తొలి వారంలోనే వర్షాలు ప్రారంభమై, రెండో వారం నాటికి వాతావరణం పూర్తిగా చల్లబడాలి. కానీ ఇప్పటికీ సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూనే ఉన్నాడు. జిల్లాలో మంగళవారం సుమారు 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు గాలిలో తేమ 70% ఉండడంతో ప్రజలు ఊకపోతుతో అల్లాడిపోతున్నారు. మరో వారం రోజుల పాటు ఇవే ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని వాతావరణం శాఖ హెచ్చరించడంతో ఆందోళన చెంచుతున్నారు. మృగశిర కార్తెకు ముందు రెండు రోజులు మాత్రమే, ఉరుములు, మెరుపుతో కొంత ఆశలు రేకెత్తించాయి. అయితేఆరితలోనే గాలులు వేయడంతో మేఘాలు తేలిపోయాయి. ఆ తర్వాత రోజు ఇదే పరిస్థితులు నెలకొంటున్నాయి. విత్తుకునేందు కొనేందుకు. మరి కొంత సమయం ఉన్నప్పటికీ సీజన్ ప్రారంభంలోనే కాలం కలిసి రాకపోవడంతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు.

# తూకంలో కోతలు... అదనపు వసూళ్లు

- పట్టింపులు లేని అధికారులు కానరాని పర్యవేక్షణ....
- జిల్లా కేంద్రమైన మండల కేంద్రమైన మోసాలకు నెలవు

**పెద్దపల్లి :** అది జిల్లా కేంద్రమైన, మండల కేంద్రమైన పర్వాలేదు... ఇచ్చేవాడు ఎవరైనా మనకు కావాల్సింది డబ్బు లు... జనాలు ఎలా పోయినా మాకేంటి.... జీతం డబ్బుల కంటే పెద్ద మొత్తంలో వచ్చే పైసలను ఎవరు వదులు కుం టారు... అనుకుంటున్నారేమో ఆయా శాఖల అధికారులు. ప్రజలకు నాణ్యతతో పాటు మోసం లేకుండాసేవలు అందించాల్సిన అధికారులు దుప్పటి వేసుకొని పడుకుంటు న్నారు. హోటళ్ళు, కిరాణ షాపులు, చికెన్ సెంటర్ ఇలా చెప్పుకుంటూ పోతే మోసం చేయడానికి, వినియోగదారులను దోచుకొని జేబులు గుల్ల చేయాడానికి నిత్యం సదరు వ్యాపారస్తులు ఎదురు చూస్తూనే వున్నారు. ప్రజలకు ఏది నాణ్యమైనదో, తెలియక పోగా షాపుల వద్ద గ్రేడ్ ల వారిగా బోర్డులు పెట్టాల్సి ఉన్నా ఏ ఒక్క షాపు ముందు కనిపించడం లేదు. మరి అధికారులు ఈ విషయాలు ఎందుకు పట్టించుకోవడం లేదు. వినియోగదారులకు సరైన అవగాహన ఎందుకు కల్పించడం లేదు. పెట్రోల్ పంపుల్లో కల్తీ, పప్పు దినుసుల్లో కల్తీలు, చివరకు నిత్యావసరం వస్తువుల్లో కల్తీ జరుగుతున్నా సదరు శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదు. వినియోగదారులు పిర్యాదు చేస్తే కానీ స్పందించనంత పని వారికేముందో ఆ దేవునికే తెలియాలి. వారు చేయాల్సిన పని నాణ్యమైన వస్తువులు వినియోగదా రులకు అందేలా చూడాలి. కానీ వీరు చేస్తున్నదేమిటి. వినియోగదారులకు కాకుండా వ్యాపారులకు వంతపాడటమే వీరి డ్యూటీనా. జిల్లాలోనే ఇలా ఉంటే మండల, గ్రామస్తాయిల్లో అధికారుల పనితీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువును ఎంఆర్ పీ రేటుకు తీసుకొని, బిల్లు ఇవ్వాల్సి ఉన్నా ఎక్కడా కూడా ఇది జరగడం లేదు. దీని వల్ల ప్రభుత్వ ఆదాయనికి పెద్ద మొత్తంలో గండి పడుతుందనే చెప్పాలి. ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి సేవ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తడం లోని ఆంతర్యం ఏమిటో సదరు అధికారులు చెప్పాలి. జిల్లా కేంద్రానికి, మండల కేంద్రాలకు అనుకొని ఉన్న ఊర్లలో మొదలుకొని, ప్రతి గ్రామ పంచాయతీ లలో ప్రతి కిరాణా షాపుల్లో ప్రతి వస్తువు మీద ఎం ఆర్ పీకంటే ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నారు. శీతల పానీయాల మీద కూలింగ్ చార్జీల పేరుతో అధిక మొత్తం వసూలు చేస్తున్నారు. అలాగే గత సంవత్సరం కాలం నుండి జిల్లా కేంద్రంలోని చికెన్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్ గా మారి, దోచుకుంటున్నా పట్టించు కోకవడం, దీనికి తోడుగా తూకం వేయడంలో హస్త వాసి ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. ఇలా నిత్యం ప్రజలను ఏదో ఒక చోట దోపిడీ చేయడంతోపాటు నాణ్యమైన వాటిని అందిం చడంలో కూడా మోసాలలకు తెగబడు తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించడంతో పాటు వినియోగదారులను చైతన్యం చేసే కార్యక్రమాలు, వారికి న్యాయమైన సేవలు అందించాలని పలు వర్గాల ప్రజలు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీలకు కాంగ్రెస్ వల..!?

**హైదరాబాద్ :** తెలుగుదేశం లో ఉన్నప్పటి నుండి కడియం శ్రీహరి సన్నిహితులుగా ఉన్న మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, శాసనమండలిలో బలం పెంచుకునే దిశగా పావులు కదుపుతున్న కాంగ్రెస్. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారాసను బలంగా దెబ్బకొట్టాలనే ఆలోచనతో పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ. ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, బండా ప్రకాష్ లకు కాంగ్రెస్ కండువా కప్పించాలని మాజీయంపి రామసహాయం సురేందర్ రెడ్డి సహాయం కోరిన కాంగ్రెస్ పార్టీ.

## హరీష్ రావు కేటీఆర్‌లకు కౌంటర్ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ :** చంద్రబాబు ను ఉదాహరణ గా తీసుకున్నారంటే అంటే హరీష్ రావు పరిస్థితి అర్థం అవుతుంది.తెలంగాణ ప్రజల ఆలోచన లను అమలు చేస్తాం. ఏపీ ఆలోచన లు కాదు.12 ఏళ్ల తర్వాత గ్రూప్ -1 పరీక్ష మేమే నిర్వహించాం.త్వరలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం. మూడు నెలలు పరిపాలన చేయగానే. ఎలక్షన్ కోడ్ వచ్చింది. ఇప్పుడే కోడ్ ముగిసింది. హామీలు అమలు చేస్తాం. ఆశ వర్కర్ల గురించి మాట్లాడే హక్కు హరీష్ కు లేదు.

## ఆనంద్ కృష్ణారెడ్డి ఆద్వర్యంలో అంజిరెడ్డి జన్మదిన వేడుకలు



**వాసవ నేస్తం,పటాన్చెరు:** ప్రముఖ పారిశ్రామికవేత్త, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు అంజిరెడ్డి జన్మదిన వేడుకలు బీజేపీ పార్టీ టౌన్ అద్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బొల్లారంలోని మున్సిపల్ 62 మంది పారిశుధ్య కార్మికులకు చీరలు, ఒక కిలో మాంసం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర నాయకులు అంజిరెడ్డి వంద సంవత్సరాలు చల్లగా ఉండాలని , మరెన్నో అత్యున్నతమైన పదవులు చేపట్టాలని మనసారా కోరుకుంటున్నానని, అలాగే ఎండనక,వాననక, అహర్నిశలు శ్రమించి కష్టపడుతున్న బొల్లారం మున్సిపల్ నా పారిశుద్ధ్య అక్క, చెల్లెమ్మ లకు, అన్న లకు అంజిరెడ్డి జన్మదిన సందర్భంగా వారికి చిరు కానుక గా చీరలు, మాంసం పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టి రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారి, అఖిల్, మోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీస్ ప్రారంభించిన ఎంపీపీ రవీందర్ గౌడ్




**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం నర్సాపూర్ నుండి పటాన్చెరు వరకు గ్రామ ప్రజలకు అందుబాటులోకి నూతన బస్సును తీసుకు రావడం జరిగింది. గత కొన్ని రోజులుగా ఈ రూట్లో ఎలాంటి బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రత్యేక చర్వతీసుకుని నర్సాపూర్ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది నూతన బస్సు రావడంతో మంగంపేట జిన్నారం ఉట్ల సోలాక్ పల్లి రాళ్లకత్వ శివనగర్ గ్రామ ప్రజలు సంతోష వ్యక్తం చేసి ఎంపీపీ రవీందర్ గౌడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గంగ రమేష్, జిన్నారం మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యానగండ్ల నరేందర్, ఊట్ల మాజీ ఉపసర్పంచ్ జింకల రవి, జిన్నారం మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్, పల్నాటి భాస్కర్, యాదగిరి, వినోద్, బాల్ రెడ్డి, అశోక్ యాదవ్, ప్రవీణ్, నర్సింగరావు, జింకల మధు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మ గౌరవ కవాతు విజయవంతం చేయండి




**వాస్తవ నేస్తం,బోనకల్:** మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాల సందర్భంగా జూలై 7న వరంగల్ లో మాదిగల ఆత్మగౌరకవాతును నిర్వహించడం జరుగుతుందని, జానకిపురంలో సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలక నాగరాజ్ మాదిగ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ మాట్లాడుతూ.. మండలంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు మండల కమిటీలు నిర్వహించుచు వరంగల్లో మాదిగల ఆత్మగౌరవ గ్రామ గ్రామాన కమిటీలు సనాకు సమావేశాలు నిర్వహించుట జరుగుతున్నది యువకులు విద్యార్థులు డ్రెస్ కోడ్ కలిగి ఈ కవాతును విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ నాయకులు తాళ్లూరి ప్రకాష్,గద్దల ఉపేందర్,కోట దినేష్, కర్లకుంట దాసు,చిలక రేవంత్,కోట గోపి, కోట నాగబాబు, కోట లోకేష్, పెరబత్తిని పవన్ కళ్యాణ్, చిలక వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫీ తీసుకుంటూ నీళ్లలో జారీ పడిన కూతురు.. కూతురును కాపాడడానికి దూకి తండ్రి మృతి

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన విజయ్ కుమార్(47) నిన్న సెలవు దినం కావడంతో గుడికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఎల్ఎండీ రిజర్వాయర్ దగ్గరికి వెళ్లారు.. అక్కడ కూతురూ సాయినిత్య సెల్ఫీ దిగే క్రమంలో జారీ నీటిలో పడింది. కూతురు మునిగిపోవడం చూసి తండ్రి విజయ్, 10వ తరగతి చదివే కొడుకు విక్రాంత్ ఇద్దరు దూకారు.. ముగ్గురు మునిగిపోవడం చూసి తల్లి అరవడంతో అక్కడే ఉన్న మత్స్యకారుడు శంకర్ సాహసోపేతంగా నీటిలో దూకి కూతురును, కుమారుడిని కాపాడాడు.

## ఛత్రినాక లో దారుణం

### ప్రియురాలిపై కత్తి పీటతో దాడి చేసిన ప్రియుడు

**హైదరాబాద్ :** ఇది వరకే వివాహం జరిగి విడాకులైన మహిళతో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్న ప్రియుడే అనుమానంతో ప్రియురాలిపై కత్తితో విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డ ఘటన ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపుతుంది. వివరాలలోకి వెళితే....పాతబస్తీ ఛత్రినాక కు చెందిన శ్రావ్య (32) కు ఇది వరకే ఓ వ్యక్తి తో 2019 లో వివాహం జరిగింది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com